క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్ 11 కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ తెలిపారు. ఆప్కో ఫీడర్ పరిధిలో నారాయణగూడ వాటర్ వర్క్స్, కెనరాబ్యాంక్, శాంతి థియేటర్, విఠల్ వాడీ, తెలుగు అకాడమీ, తెలంగాణ టూరిజం తదితర ప్రాంతాల్లో 9.30 గంటల నుంచి 12 గంటల వరకు గాంధీ కుటీర్ ఫీడర్ పరిధిలో శివాలయం టెంపుల్, నారాయణ కాలేజీ, ఏయిర్ బస్, కేశవమెమోరియల్ కాలేజ్ తదితర ప్రాంతాల్లో 11.30 గంటల నుంచి 2 గంటల వరకు గోల్కొండ క్రాస్‌రోడ్స్ ఫీడర్ పరిధిలో ఏక్‌మినార్ మజీద్, కృష్ణాకాలనీ, ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్, స్పెన్సర్స్ ఫీడర్ పరిధిలో చిలకలగూడ, శివాలయం దేవాలయం, రాజా డిలక్స్, ఎన్‌బీకే ఎస్టేట్ చర్చి తదితర ప్రాంతాల్లో 2.30 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నేతలు

అంబర్‌పేట: బీజేపి రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియమితులు కావడంతో అంబర్‌పేటకు చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది దామోదర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఇంద్రారెడ్డిలు ఉన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ ఆనంద్‌గౌడ్, ఓబీసీ మోర్చా సెంట్రల్‌జిల్లా కార్యదర్శి పులి నారాయణ, నాయకులు కృష్ణముదిరాజ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కరాటే గ్రేడింగ్ బెల్టుల ప్రదానం



విద్యార్థులతో డాక్టర్ గోపాల్‌రెడ్డి

కాచిగూడ: జీవీఆర్ కరాటే అకాడమీలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ఉత్తీర్ణులైన 34 మంది విద్యార్థులకు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి కరాటే కలర్ బెల్టులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని అందరూ ఆరోగ్యం, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని సూచించారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ స్థైర్యం, మనోధైర్యం, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అకాడమీ బ్లాక్ బెల్ట్స్ కరీం, అమృతరెడ్డి, యోగిని, గణ సంతోషిని, గౌతమ్, షైనీ, నందిని తదితరులున్నారు.

30న జంగమ సమాజం ఎన్నికలు



సమావేశంలో పాల్గొన్న ఆర్.విశ్వేశ్వరయ్య

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర జంగమ సమాజం గ్రేటర్ హైదరాబాద్ సంఘం ఎన్నికలు ఈ నెల 30న నగరంలోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.విశ్వేశ్వరయ్య తెలిపారు. ఆదివారం ముషీరాబాద్‌లోని జంగమ సమాజ రాష్ట్ర కార్యాలయంలో అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని ప్రకటించారు. రాష్ట్ర జంగమ సమాజం ఉపాధ్యక్షుడిగా నాగభూషణం, ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు రాజేష్, సరిత, కవిత పాల్గొన్నారు.

అమ్మవారికి మారుబోనం



ప్రత్యేక పూజల్లో బీజేపీ నేత కన్నె రమేష్‌యాదవ్

కాచిగూడ: నింబోలిఅడ్డాలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి భక్తులు మారుబోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నె రమేష్‌యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చందర్, అశ్లేష్, ఆర్.సంతోష్, సందీప్, అనిల్, అరిగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణమాసం బోనాలు



పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ కాకతీయ హైస్కూల్ పక్కన ఉన్న జమిస్తాన్‌పూర్ పోచమ్మ ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోక నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రావణమాసం బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువనేత ముఠా జైసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు ఆర్.మోజెస్, బీసీసెల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌గౌడ్, ఎర్రం శేఖర్, పెంటారెడ్డి, మైపాల్‌రెడ్డి, తుమ్మలరాజు, ఆర్.శివశంకర్, చిట్టిమల్ల శ్రీహరి తదితరులున్నారు.

భోలక్‌పూర్‌లో..

భోలక్‌పూర్ డివిజన్‌లోని ముగ్గు బస్తీలో శ్రావణమాస బోనాలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, రంగానగర్, ముగ్గు బస్తీ దేవాలయాల్లో ముఖ్య అతిథిగా హాజరై బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి: చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాలు ఉత్సవాలు గుండు జగదీష్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జ్ఞానేశ్వరిరవిప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ముఠా పద్మనరేష్, అరుణాజయేందర్‌బాబు, మత్స్య కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ, కొప్పుపద్మ, గంగ తెప్పోత్సవ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌కుమార్, గంగపుత్రసంఘం నాయకులు వినోద్, ఎస్.వెంకటేష్, యాదగిరి, నరసింహ, అంజయ్య, మహిళా అధ్యక్షురాలు పెద్దపల్లి సుజాత, ప్రధాన కార్యదర్శి గుండు ధనలక్ష్మి, సుమలత, భారతి, రాధాదేవి, బీఆర్ఎస్ నేతలు ముఠా నరేష్, రవిశంకర్‌గుప్తా, శ్రీనివాస్, పీఎస్.శ్రీనివాస్ తదితరులున్నారు.



భోలక్‌పూర్‌లో ఎమ్మెన్ శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థి సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు

ముషీరాబాద్: తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ తలపెట్టిన విద్యార్థి సింహ గర్జన పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆదివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాలలో కొనసాగుతున్న భవనాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో పూర్తిస్థాయి వార్డెన్స్, వర్కర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

– ఒక్కో గదిలో 30–40 మంది విద్యార్థులను ఉంచడం వల్ల చదువుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టాయిలెట్లు కూడా సరిపోవడం లేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

- నగరంలో 90 శాతానికి పైగా హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండడం వల్ల దూర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.
- ఈ సమస్యలపై ఖమ్మంలో ఆగస్టు 23న 'విద్యార్థి సింహ గర్జన' బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ సోషలిస్టు స్టుడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూర్రెళ్ల మహేష్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు భరత్‌మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి నాగరాజు, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, కోట్ర ప్రభాకర్ రెడ్డి, శైలజమహేశ్వరి తదితరులు కోరారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం జ్యోతిరావుపూలే చౌరస్తాలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రేమ్‌నగర్ గంగపుత్ర సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రుల అభివృద్ధికి చేయూతనిస్తుందన్నారు. సంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మణిపూర్ మహిళలకు సంఘీభావం



సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కాచిగూడ: మణిపూర్‌లో గత రెండు నెలలుగా జరుగుతున్న అల్లర్లపై ప్రధాని నోరు విప్పకపోవడం దారుణమని మాదిగ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుండె రమేష్‌చంద్ర అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై సాగించిన అమానుష చర్యను తీవ్రంగా ఖండించారు. మణిపూర్‌లో విధ్వంసాలకు అడ్డుకట్ట వేసి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. మేరీకుమారి, రవికాంత్‌రెడ్డి, శ్రీనివాస్, కుబేరస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాదయ్య, కావలి కాసయ్య తదితరులున్నారు.

పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆదివాసీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై స్పందించని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీనియర్ జర్నలిస్టు రాంచంద్రమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్, పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, నగర కార్యదర్శి శ్రీనివాస్, ప్రొఫెసర్ కాత్యాయని విద్యహే, రాఘవచారి, రవిచందర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ.. వివస్త్రలను చేసి అఘాయిత్యాలకు పాల్పడి ఎంతో మందిపై దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. గోల్కొండ క్రాస్‌రోడ్డులోని ఎం.బీ.చర్చి ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఈ దాడులను వెంటనే నిలిపేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. దాడుల్లో మరణించిన వారితో పాటు ఇటీవల అత్యాచారానికి గురైన వారికి సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తులతో సంఘీభావాన్ని తెలిపారు. చర్చి ప్రతినిధులు కెనడి క్రూపారావు, శ్యామ్ ప్రసాద్, అనిల్, గిడియన్‌బాబు, విజయ్‌పాల్, అభిషేక్, అబ్షలూమ్, అరుణ్ పాల్గొన్నారు.

కెప్టెన్ లక్ష్మి సెహగల్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు కెప్టెన్ లక్ష్మి సెహగల్ 11వ వర్ధంతిని ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి మాట్లాడుతూ.. డాక్టర్ చదివిన లక్ష్మి సెహగల్ స్వాతంత్ర్య పోరాటానికి ఆకర్షితురాలై యుద్ధంలో గాయపడిన వారికి వైద్యం చేశారన్నారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, నాయకులు కవిత, శాంతమ్మ, ఎల్లమ్మ తదితరులున్నారు.

ముదిరాజ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

కాచిగూడ: ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి ముదిరాజ్‌లను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాతీయ కోలి ముదిరాజ్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణముదిరాజ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు బానుప్రకాష్, సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్‌పాండు, సామ పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

కాచిగూడ: పోలింగ్ బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీఎల్ఓ)లుగా జీహెచ్ఎంసీ స్వీపర్స్, కామాటీలను తీసుకోవద్దని తెలంగాణ మున్సిపల్ స్వీపర్ అండ్ కామాటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాలిపెల్లి క్రిష్ణ, అంబర్‌పేట వైస్ ప్రెసిడెంట్ దర్శన్ కోరారు. కాచిగూడ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన బీఎల్ఓ సమావేశంలో వారు డీఎంసీ మారుతి దివాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విధుల నుంచి స్వీపర్స్, కామాటీలకు నిలిపివేస్తామని డీఎంసీ హామీ ఇచ్చారని తెలిపారు.

మైనార్టీలకు రూ. లక్ష రుణంపై హర్షం

ముషీరాబాద్: మైనార్టీ, క్రిస్టియన్‌లకు రూ.లక్ష రుణాలు అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ మైనార్టీ కమిషన్ మాజీ వైస్ చైర్మన్ బి.శంకర్‌లూక్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన క్రైస్తవులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆల్ క్రిస్టియన్స్ వెల్ఫేర్ కమ్యూనిటీ (ఏసీడబ్ల్యూసీ) రాష్ట్ర అధ్యక్షుడు సాల్మన్‌రాజ్, పబ్లిసిటీ సెక్రటరీ డాక్టర్ గండి శ్రావణ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

ముషీరాబాద్‌కు మణిహారం స్టీల్ బ్రిడ్జి

ముషీరాబాద్: ముషీరాబాద్‌కు మణిహారం స్టీల్‌బ్రిడ్జి నిర్మాణమని బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ.. రూ.460 కోట్ల నిధులతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు పెద్ద ఎత్తున నిధులు మంత్రి కేటీఆర్ కేటాయించారన్నారు. బీఆర్ఎస్‌ను బలమైన శక్తిగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ముచ్చిడి నర్సింగ్‌రావు, గోరే భాయ్, చుక్క నాగేష్ పాల్గొన్నారు.

ఓయూ వీసీ, రిజిస్ట్రార్‌కు మైనార్టీ కమిషన్ లేఖలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ రేపు (25న) హాజరు కావాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ లేఖ జారీ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం తనకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్, ప్రొఫెసర్ హోదా వేతనం కోసం ఐదు నెలలుగా ఎదురు చూస్తున్నానని, మైనార్టీ కమిషన్‌ను ప్రొ.అన్సారీ ఫిర్యాదు చేశారు. మైనార్టీ కమిషన్ ఛైర్మన్ ఓయూ అధికారులను వివరణ కోరగా.. వారు దస్త్రాలను సమర్పించారు. వాటితో సంతృప్తి చెందని మైనార్టీ కమిషన్ పూర్తి సమాచారంతో ఈ నెల 25న హాజరు కావాలని వీసీ, రిజిస్ట్రార్లకు లేఖలు జారీ చేశారు.

బర్కత్‌పుర హౌసింగ్ బోర్డును మార్చాలి



బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో కాలనీవాసులు

కాచిగూడ: బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ అండ్ పార్కు వాకర్స్ అసోసియేషన్ పేరుతో ఉన్న బోర్డును తొలగించి బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్కుగా బోర్డును మార్చాలని స్థానికులు డిమాండ్ చేశారు. బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు ఎల్ఐజీహెచ్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలు సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించాలని కోరుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం అందజేశామన్నారు. త్వరలోనే బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు ఎల్ఐజీహెచ్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. కిషోర్, శరత్‌శ్యామ్, కరణ్‌సింగ్ హజారి, మహేందర్ కోఠారి, మురళీకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, రాంమూర్తి, ప్రకాష్‌రావు, గోపాలకృష్ణ, త్రినాథ్, సాయికుమార్, భరత్, మల్లికార్జున్, గాంధిబాబు, ఎస్.హన్మంతరావు, రమాధర్‌రెడ్డి, పద్మిని, దడువై ప్రకాష్, అశ్వీన్‌మావులే, కె.రామకృష్ణ, సమాజరావు, రాంమోహన్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుకాణంపై దాడిచేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



పోలీసులను కోరుతున్న బీజేపీ నేతలు గౌతమ్‌రావు తదితరులు

అంబర్‌పేట: దుకాణ యజమానిపై దాడిచేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు అంబర్‌పేట పోలీసులను కోరారు. ఈ నెల 22న గోల్నాకలోని డిజిటల్ ప్రింటింగ్ వ్యాపారం నిర్వహిస్తున్న యజమానిపై మూకుమ్మడిగా దాడి చేసిన అందరిపై 307 కేసుపెట్టాలని పోలీసులను కోరారు. దుకాణంలో పనిచేస్తూ చోరీకి పాల్పడిన యువకుడిని పనిలోనుంచి తీసివేస్తే అతను తన వర్గంతో వచ్చి దుకాణ యజమానిపై దాడి చేయడం తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఆదివారం బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, గద్వాల జిల్లా ఇన్‌చార్జి బి.వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ అమృతలతో కలిసి పలువురు బీజేపీనేతలు దాడి జరిగిన దుకాణాన్ని సందర్శించిన అనంతరం దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దాడి వెనుక ఉన్న వ్యక్తులపై సైతం చర్యలు తీసుకోవాలన్నారు.

- గతంలో అంబర్‌పేట నియోజకవర్గంలో ఇలాంటి సంస్కృతి లేదని, ఇలాంటి చర్యలకు పాల్పడిన అందరిని శిక్షించాలన్నారు. కేవలం ఇద్దరిపై నామమాత్రపు కేసులు నమోదు చేసి వదిలేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని తాము పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.
- ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం, దుకాణాన్ని ధ్వంసం చేయడం, గుంపుగా వచ్చి కొట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మూల రవీందర్‌గౌడ్, అజయ్‌కుమార్, కన్నె రమేష్‌యాదవ్, నర్సింగ్‌రావుయాదవ్, రాంచందర్, బుచ్చిరెడ్డి, ఆనంద్‌గౌడ్, యశ్వంత్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవిచారి

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ బాకారంలో స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను ఆదివారం తొలగించారు. గత కొద్ది రోజులుగా ఈ సమస్యను కార్పొరేటర్ రవిచారి దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించగా వారు తొలగింపజేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220383